క్లుప్తంగా

మెగా డీఎస్సీ ప్రకటించాలి

రామన్నపేట: రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఇందుకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని సీపీఎం మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఏడు సంవత్సరాలుగా డీఎస్సీ ప్రకటించక పోవడంతో నాలుగు లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

చౌటుప్పల్ : మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలని దండుమల్కాపురం గ్రామంలోని నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు దేప శ్యాంసుందర్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుదిక్కులా చాటిచెప్పిన ఘనత ఎన్టీఆర్‌ది అన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా తక్షణమే భారతరత్నను ప్రకటించాలని కోరారు.

ఘనంగా వీడ్కోలు వేడుకలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని గాయత్రి జూనియర్ కళాశాలలో ఆదివారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట, పాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాష్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్ల ఏర్పాటు

ఆలేరురూరల్ : మండలంలోని రాఘవాపురం గ్రామంలో వీధి లైట్లను ఆదివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, మేకల ఉపేందర్, తుంగ కుమార్, నెమలి రాజయ్య, శ్రీశైలం, సాంబరాజు, మల్లయ్య, సత్తయ్య, క్రాంతి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరిటౌన్ : సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున సెలవు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఆదివారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు క్రాంతి, రాజేందర్, రమేష్, శ్రీను, మధు, శ్రీకాంత్, లాలూ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామంలో పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లంకి సోమనర్సింహ రెడ్డి, గూడెపు కుమార్, ఉప్పలయ్య, నర్సయ్య, దశరథ, రామ్మూర్తి, సత్తయ్య, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నియామకపత్రం అందజేస్తున్న జంగయ్య

బొమ్మలరామారం : మండలంలోని మైలారం, ప్యారారం గ్రామాల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మైలారం జంగయ్య ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. మైలారం గ్రామ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా సుంకిశాల సురేష్,సిద్దెంకి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా సిద్దెంకి గణేష్, శివ కుమార్, ప్రచార కార్యదర్శులుగా బూడిద సురేష్, కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా ప్రకాష్, మురళి, భాస్కర్, శ్రీనివాస్, మహేష్, కుమార్‌లను ఎన్నుకున్నారు.

ప్యారారంలో..

ఎమ్మార్పీఎస్ ప్యారారంలో గ్రామ అధ్యక్ష, కార్యదర్శులుగా ఆయగళ్ల మహేష్, ఆయగళ్ల రవి, ఉపాధ్యక్షులుగా నవీన్, నమిలే ఎల్లం, శ్రీకాంత్, ప్రచార కార్యదర్శులుగా ఎల్లం, ఉదయ్, కార్యవర్గ సభ్యులుగా రమేష్, భాస్కర్, రాంచందర్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాంధాల రామస్వామి, బొర్ర నర్సింహ, పర్రె వెంకటేష్, మైలారం సాయి కుమార్ సిద్దెంకి బాబు, యాదగిరి, శ్రీనివాస్ రమేష్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



మహ్మద్ ఇబ్రహీం



సమీరొద్దీన్

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని మజీద్ ఎ నూర్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా అబ్దుల్ నబీ, పక్కీర్ అహ్మద్, అధ్యక్షుడిగా మహ్మద్ ఇబ్రహీం, ఉపాధ్యక్షుడిగా ఖాసీమ్, అమీర్, ప్రధాన కార్యదర్శులుగా సమీరొద్దీన్, కోశాధికారిగా ఖలీల్, సహాయ కార్యదర్శిగా జాని, ప్రచార కార్యదర్శిగా షాకీరొద్దీన్, ముఖ్య సలహాదారులుగా ఎండీ.మున్నీర్, అబ్బాస్, మెహబూబ్, రషీద్, ఖాజా, కార్యవర్గ సభ్యులుగా అలీమొద్దీన్, ఖాదర్, ఇస్మాయిల్, అబ్బాస్, చోటు, షరీఫ్, జమాల్, పాషా, జహంగీర్, రియాజ్‌లను ఎన్నుకున్నారు.

ఇసుక రవాణాకు అడ్డుకట్టేది?

- మూసీ నుంచి అక్రమంగా తరలింపు
- పొలాల వద్ద డంపింగ్
- రాత్రి వేళల్లో హైదరాబాద్‌కు రవాణా



దత్తప్పగూడెం పరిధిలో మూసీ నుంచి తరలిస్తున్న ఇసుక

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామ పరిధిలోని మూసీ నది నుంచి జోరుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. రోజూ 50నుంచి 100 ట్రాక్టర్ల వరకు ఇసుకను తరలిస్తున్నారు. తరలివచిన ఇసుకను వ్యవసాయ బావుల వద్ద డంపు చేసి రాత్రి వేళల్లో లారీల ద్వారా హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలిసినా అధికార యంత్రాంగం చోద్యం చేస్తోంది. మామూళ్లు పుచ్చుకొని చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలుఉన్నాయి.

వట్టిపోతున్న బోర్లు

మూసీ నుంచి పెద్ద ఎత్తున ఇసుక తరలిస్తుండడంతో నదీ పరీవాహకంలోని వ్యవసాయ బోర్లు అడుగంటుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే ఎండలు ముదరడంతో భూగర్భ జలాలు అడుగంటాయని, ఇసుక తోడేస్తుండడంతో బోర్లు వట్టిపోతున్నాయని రైతులు కొండ్రాతి సత్తయ్య, కొండ్రాతి వెంకటయ్య, కొండ్రాతి బక్కయ్య, బాసాన్ మల్లయ్య వాపోతున్నారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నా కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

నాలుగు నెలలుగా..

నాలుగు నెలలుగా మూసీ నది నుంచి ఇష్టా రాజ్యంగా ట్రాక్టర్లతో ఇసుక రవాణా కొనసాగుతోంది. దత్తప్పగూడెం పరిధిలోని నాగులబండ నుంచి పొడిచేడు ప్రాంతం వరకు మూసీలో ఇసుకను తరలించి బావుల వద్ద డంప్ చేస్తున్నారు. రాత్రి వేళల్లో లారీలకు ఎత్తి హైదరాబాద్‌కు తరలిస్తూ అక్రమార్కులు పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇసుక రవాణా అరికట్టకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరిస్తున్నారు.

తహసీల్దార్ వివరణ

దత్తప్పగూడెం పరిధిలో మూసీ వాగునుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు మాకు ఎటువంటి ఫిర్యాదులు రాలేదని తహసీల్దార్ రాంప్రసాద్ తన వివరణలో తెలిపారు. తాము మూసీని సందర్శించి వాస్తవమని తేలితే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేటినుంచి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



ముస్తాబైన దేవాలయం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయ 47వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ నిర్వాహకులు దేవాలయాన్ని ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల కోసం చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. 13న విఘ్నేశ్వరపూజ, ధ్వజారోహణం, 14న శివపంచాయతన యజ్ఞం, శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం, 15న లక్ష పుష్పార్చన, 16న లక్ష గాయత్రి మహాయజ్ఞం, భద్రావతి భావనారుషిల కల్యాణం, 17న పార్వతీ పరమేశ్వరుల కల్యాణం, 18న సహస్ర శతఘటాభిషేకం, 19న రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. సోమవారం స్వామివారి డోలారోహణం, లక్ష పుష్పార్చన నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ బడుగు చండీకేశ్వర్ తెలిపారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : ఈ నెల 23 నుంచి 27వరకు నిర్వహించనున్న రాయగిరి రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాల్య హనుమంతు నాయక్, మాజీ సర్పంచ్ కల్లెం బాల్‌నర్సింహ, మాజీ ఉపసర్పంచ్ మేకల బాల్‌నర్సింహ, గొజ్జ ఎల్లేశ్, భువనగిరి భిక్షపతి, బల్ల వీరభద్రప్ప, దొమ్మాట రమేష్, చింతల రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రూ.1 కోటి 30 లక్షలు, మండలంలోని లోతుకుంటలో రూ.5 లక్షలు, నరసాయగూడెంలో రూ.5 లక్షలు, ఆరూర్లో రూ. 14 లక్షలు, వెంకటాపురంలో రూ. 20 లక్షలు, టేకులసోమారంలో రూ. 20 లక్షల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు ఐన నిధులతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఫ్రెండ్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆనంద్ ఐ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి కసుభా శ్రీనివాస్ రావు, ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంత రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నర్సింహ, ఎంపీటీసీలు పలుసం రమేష్ , కుందారపు యశోదా, పల్లెర్ల భాగ్యమ్మ, పసల జ్యోతి, సామ రాం రెడ్డి, చేగూరి భిక్షపతి, చేగురి మల్లేశ్ , అసోసియేషన్ అధ్యక్షుడు కొండూరు బాలరాజు, నాయకులు కుంభం విద్యా సాగర్ రెడ్డి, వెంకట పాపి రెడ్డి, బోళ్ల శ్రీను, పబ్బు ఉపేందర్ బోస్, కంకల కిష్టయ్య, బంతిని సహదేవ్, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004- 05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చదువు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, లక్ష్మయ్య, శంకరయ్య, అనంత రెడ్డి, జిలాని, రాజవర్ధన్ రెడ్డి, విద్యార్థులు చెరుకు శ్రీకాంత్, కూనపురి శ్రీశైలం, పంజాల కిరణ్, పిశిక శంకర్, రేగు శ్రీధర్, మిర్యాల అశోక్, వేముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యం



అడ్డగూడూరు : ధర్మారంలో కేంద్ర పథకాలను ప్రజలకు వివరిస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : జూలూరులో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



చౌటుప్పల్: ఆరెగూడెంలో కేంద్ర పథకాలను వివరిస్తున్న బీజేపీ నాయకులు

అడ్డగూడురు : బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ జాయింట్ కన్వినర్ కూరాకుల వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ధర్మారంలో గ్రామంలో గావ్ చలో..ఘర్ చల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇం టింటికీ కేంద్ర పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల ఇమ్మాని యేల్, మండల ఉపాధ్యక్షుడు బాల్నె పెద్ద భిక్షం, పూలపల్లి శంకర్‌రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మరాఠి కుమార్, క్రిష్ణారెడ్డి, రాములు తదిరతులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధికి కోసం బీజేపీకీ ఓటు వేయాలి

చౌటుప్పల్ : దేశ అభివృద్ధి కోసం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించుకోవాలని ఆరెగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మునగాల తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం ఆరెగూడెంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రధానమంత్రి నరేంద్రమోడీ సాధించిన విజయాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో దేశం అన్ని రంగాల్లో వెనబడిపోయిందన్నారు. మోదీ పాలనలో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశం నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మన్నె ప్రతాప్‌రెడ్డి, ఊడుగు యాదయ్యగౌడ్, కట్ట కృష్ణ, అనంతుల ఐలయ్య, మునగాల విజయేందర్‌రెడ్డి, ఉయ్యాల లింగస్వామి, బోయ నర్సింహ, ఉయ్యాల పరమేష్, బద్దం రాజయ్య, పాల్గొన్నారు.

మోదీ పాలనలో దేశం అభివృద్ధి

రామన్నపేట : నరేంద్రంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో దేశం అభివద్ధి దిశగా పయనిస్తుందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఏలూరి శ్యామ్ అన్నారు. ఆదివారం ఇస్కిళ్ల గ్రామంలో గావ్ చలో.. ఘర్ చలో కార్యక్రమాన్ని నిర్వహించాఱ. ఈ సందర్భంగా కేంద్ర పథకాలను ఇంటింటికీ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోదీ పాలనలో దేశం అన్నిరంగాలలో ఘనమీయమైన ప్రగతిని సాధించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు పొలాస ఉపేంద్ర, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ రాపర్తి గణేష్, బందెల సంజీవ, పిండి మల్లేష్, చాగంటి లాల్ కృష్ణ, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పొలడుగు గ్రామంలో గావ్ చలో...బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి స్టేషన్ ఘన్‌పూర్ బీజేపీ ఇన్‌ఛార్జి తుమ్మల మురళీధర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డి పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను కేంద్ర ప్రభుత్వానివే అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్, నాయకులు గుంటి సతీష్, మల్లేష్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో...బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కేంద్ర పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు మరాటి బీరప్ప, ప్రభాస్ రాజ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఆదివారం చలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గంగదేవి విజయ్, బూత్ అధ్యక్షుడు వట్టిపల్లి శ్రవన్, బీజేపీ మండల అధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, ప్రధానకార్యదర్శి పల్లెకాడి బస్వయ్య, ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి గోదాసు లింగస్వామి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం



మాట్లాడుతున్న మోదీరాందేవ్

వలిగొండ : రాష్ట్ర బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపి మాట్లాడారు. విద్యారంగం పట్ల గత ప్రభుత్వం కేటాయించిన నిధులకన్నా తక్కువ నిధులు కేటాయించారన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు, సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు మెస్ చార్జీలు ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఊసే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గొలుసులు మధు, మల్లయ్య, విద్యారత్న, క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లు, క్రాంతి కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు



ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

భువనగిరి రూరల్ : మండలంలోని తాజ్‌పూరల్‌లో ఆదివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీఓ అనురాధ తదితరులు పాల్గొన్నారు.


చెక్కు అందజేత

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన నిరుపేద ఎలుగు అవిలయ్య కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో మంజూరైన ఎల్ఓసీ చెక్కును మాజీ ఎంపీటీసీ ఎలుగు పార్వతమ్మయాదయ్య ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింత చంద్రయ్య, తొంట నరేందర్, వల్లందాస్ వెంకన్న, తొంట భాస్కర్, ముక్కెర్ల మల్లేష్, వల్లపు సత్తయ్య, వల్లపు వెంకన్న, తొంట సంపత్, వల్లపు యాదయ్య, ఓర్సు చంద్రయ్య, అంతయ్య, కృష్ణ, శివమణి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామ శివారులో నిర్వహించిన వెస్ట్ చౌటుప్పల్ ప్రీమియం లీగ్-1 క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ముగింపు సమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. యువత క్రీడల్లో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, నిర్వహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారు లు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెళ్లలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ, క్రీడోత్సవాల దాతలు భాషబోయిన ఉప్పలయ్య, ఎరుకల స్వామి, భాషబోయిన స్వామి, కొమ్ము నరేష్, ఉప్పల మత్స్యగిరి, గడ్డం అశోక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దాతలు

మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మానం



భువనగిరి రూరల్ : మాజీ సర్పంచ్ ప్రేమలతను సన్మానిస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : మండంలోని అనాజీపురం మాజీ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశంను ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మాజీ సర్పంచ్ బొల్లెపల్లి కుమార్, కమిటీ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేశ్, ఏదునూరి వెంకటేశ్, ముచ్చపతి బాలయ్య, కడారి కష్ణ, బొల్లెపల్లి కిషన్, బొల్లెపల్లి పరమేష్, పిట్టల వెంకటేశ్, ఎండీ.అఫ్జల్, మైలారం శివ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామ పంచాయతీ మాజీ పాలకవర్గ సభ్యులను ఆదివారం మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహా రెడ్డి, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రాంపాక నాగయ్య, మర్రిపల్లి యాదయ్య, బత్తిని తిరుమలేష్, అండెం రజితారాజిరెడ్డి, ఉప్పల లక్ష్మియాదయ్య, దండెబోయిన మల్లేష్, వర్రె కవిత, పేలపూడి మధు, ఎలుగు శోభ యాదయ్య, మండల పరిషత్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ రచ్చ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని శారాజీపేట గ్రామ తాజా మాజీ పాలకవర్గాన్ని ఆదివారం ఎంపీటీసీ రచ్చ కావ్యరామనర్సయ్య శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండ పద్మపర్వతాలు, ఉపసర్పంచ్ కంతి మహేందర్, వార్డు సభ్యులు సాయికుమార్, శ్రీధర్, పసుపుల సరేష్, శారధ, అనిత, అశోక్ పాల్గొన్నారు.



మోత్కూరు : సన్మానిస్తున్న లక్ష్మీ నర్సింహా రెడ్డి



ఆలేరురూరల్ : పంచాయితీ పాలకవర్గాన్ని శాలువాతో సన్మానిస్తున్న ఎంపీటీసీ

పీఏసీఎస్ చైర్మన్‌పై నేడు అవిశ్వాసం

అడ్డగూడూరు: అడ్డగూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు పై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై సోమవారం పీఏసీఎస్ కార్యాలయంలో డీసీఓ ప్రవీణ్ కుమార్ సమావేశం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ సీఈఓ వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. గత నెల 22న చైర్మన్‌పై పీఏసీఎస్ డైరెక్టర్లు డీసీఓకు అవిశ్వాస తీర్మాన నోటీసులు అందజేశారు. మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా కాంగ్రెస్ నుంచి ఆరుగురు, బీఆర్ఎస్ నుంచి ఆరుగురు, సీపీఐనుంచి ఒకరు గెలుపొందారు. దీంతో చైర్మన్ గా బీఆర్ఎస్‌కు చెందిన పొన్నాల వెంకటేశ్వర్లు, సీపీఐకి చేదే చంద్రయ్య వైస్ చైర్మన్ ఎన్నికయ్యారు. అయితే ఇటీవల కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ముగ్గురు డైరెక్టర్లు కాంగ్రెస్‌లోకి చేరారు. దీంతో కాంగ్రెస్‌కు చెందిన డైరెక్టర్లు చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు పై అవిశ్వాసం పెట్టారు. పీఏసీఎస్ చైర్మన్‌గా ఎవరూ ఎన్నికవుతారనే చర్చ మండలంలో జోరుగా నడుస్తోంది.

క్రీడలతో మానసికోల్లాసం

బీబీనగర్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ప్రముఖ పారిశ్రామికవేత్త, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి పింగళ్‌రెడ్డి అన్నారు. మండలంలోని జైనపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులకు పింగళ్ యువసేన ఆధ్వర్యంలో టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, మాజీ సర్పంచ్ బాలమల్లేష్, సేవాదళ్ నాయకులు రఘునందన్‌గౌడ్, మోయిన్, నరేందర్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న పింగళ్‌రెడ్డి, ఎస్ఐ రమేష్

బొందుగుల నర్సింహా రెడ్డికి ఘన నివాళి



నర్సింహా రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న వెంకట్‌రాంరెడ్డి

రాజాపేట : ఉమ్మడి నల్లగొండ జిల్లా మదర్‌డెయిరీ మాజీ చైర్మన్ బొందుగుల నర్సింహా రెడ్డి వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని బొందుగుల గ్రామంలో ఆయన విగ్రహానికి మదర్ డెయిరీ డైరెక్టర్ చింతలపురి వెంకట్‌రాంరెడ్డితోపాటు పలువురు నాయకులు, కుటుంబ సభ్యులు, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని యాదగిరి గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, మాసిరెడ్డి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రంగా రెడ్డి మృతికి సంతాపం

భువనగిరి క్రైమ్ : పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది, బీజేపీ రాష్ట్ర నాయకుడు వంగేటి విజయ భాస్కర్‌రెడ్డి తండ్రి వంగేటి రంగారెడ్డి ఆదివారం మృతి చెందాడు. ఆయన మృతికి పలువురు నాయకులు సంతాపం తెలిపారు. మృతదేహాన్ని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొత్తంశెట్టి రవీందర్, నర్ల నర్సింగ్‌రావు, చందా మహేందర్ గుప్త, పిట్టల అశోక్ ముదిరాజ్, ఉమాశంకర్‌రావు, మహమూద్ అలీ, శ్రీధర్, సత్తు వర్మ పాల్గొన్నారు.

సెంట్రింగ్ సామగ్రి చోరీ

రామన్నపేట : ఇంటి నిర్మాణానికి ఉపయోగించే సెంట్రింగ్ సామగ్రి చోరికి గురైంది. ఈ సంఘటన ఆదివారం రామన్నపేటలో జరిగింది. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. రామన్నపేటకు చెందిన బుడ్డ ప్రసాద్ సెంట్రింగ్ మేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. చిట్యాల-భువనగిరిరోడ్డులో ఎస్సీ బాలుర వసతిగృహం పక్కన ఓ ఇంటి నిర్మాణ పనులు చేస్తున్నాడు. 180 సెంట్రింగ్ బాక్స్‌లను నిర్మాణ ప్రదేశంలో భద్రపరిచాడు. ఆదివారం పనులు చేద్దామని నిర్మాణస్థలానికి వెళ్లగా బాక్స్‌లు కనిపించలేదు. సమీపంలో ని సీసీ పుటేజీని పరిశీలించగా ఆదివారం తెల్లవారుజామున చిట్యాల వైపు నుంచి వచ్చిన అశోక్‌లేలాండ్ ఆటోలో గుర్తుతెలియని వ్యక్తులు సెంట్రింగ్ సామాగ్రి అపహరించుకు పోయినట్లు రికార్డయ్యింది. చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.